

తెలంగాణలో పింఛన్లు పెంచే వరకు ఉద్యమం: మందకృష్ణ మాదిగ

ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 07 సెప్టెంబర్ 2025 పేజీలు : 12

## గ్రామ పాలనాధికారులకుని యామక ఉత్తర్వుల పత్రాలు అందజేసిన కలెక్టర్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 6, (ప్రజా జ్యోతి)**

శనివారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టర్ కార్యాలయంలో గ్రామ పాలనాధికారుల కుని యామక ఉత్తర్వులను అంద జేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ "జిల్లాలో మొ త్తం 83 మంది అభ్యర్థులు గ్రామ పాలనాధికారి (జిపివొ) అర్హత సాధించారు," అని తెలి పారు. శుక్రవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉత్తీర్ణులైన గ్రామ పాలనాధి కారులకు నియామక ఉత్తర్వు లు అందజేయడం జరిగింది. అనంతరం, నియామక ఉత్తర్వులు అందుకున్న జిపిఓ లు జిల్లా కలెక్టర్ ని మర్యాద పూ ర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా జిల్లా అభివృద్ధికి గ్రామ పాలనాధికారుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. బాధ్యతను నిజాయితీగా నిర్వహించాలని ఆయన సూచించారు.

# ఆదిలాబాద్‌లో ఘణంగా గణేష్ నిమజ్జన శోభయాత్ర

## ప్రారంభించిన ఎమ్మెల్యే, కలేక్టర్, ఎస్పీ



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 6, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఘణంగా ప్రారంభం అయింది. గణేష్ నిమజ్జనం శోభాయాత్ర ను స్థానిక శాసన సభ్యులు పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉత్సవ సమితి స భ్యులు పాల్గొని ప్రారంబించా రు. జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ స్కూల్ లో శని వారం ఏర్పాటు చేసిన హిందూ సమాజ్ ఉత్సవ సమితి ఆద్వ ర్యంలో సార్వజనిక గణేష్ ని మజ్జనం శోభాయాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, డీసీసీబీ చైర్మన్ అడ్డీ, ప్రత్యేక ఆహ్వానితులు మోహన్ రావు, బోజారెడ్డి, ఉత్సవ సమితి స భ్యులు, హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణేష్ నిమజ్జనం శోభాయాత్ర ను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ముఖ్య అతిథులు మా ట్లాడుతూ జిల్లాలో గత 60 సం వత్సరాలుగా గణేష్ ఉత్సవా లు, నిమజ్జనం విజయవంతం గా కొనసాగడం ఆనవాయితీ గా వస్తున్నదని, హిందూ సమా జ్ ఉత్సవ సమితి ఐకమత్యం గా ఉండి ...మిగతా 2లో

## వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై కేసులను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి**



వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై చేసే కేసులను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ యాక్ట్ - 2007, రాష్ట్ర నియమావళి 2011 ప్రకారం ఇకపై వయోవృద్ధుల సంరక్షణ సంక్షేమం కోసం దాఖలు చేసే కేసులు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ మానిటరింగ్ సిస్టమ్ (టి.ఎస్.సి.ఎం.ఎం.ఎస్.) ఆన్లైన్ పోర్టల్ ద్వారా / మీసేవ కేంద్రాల ద్వారా దాఖలు చేయవ లసి ఉంటుందని తెలిపారు.

## ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల ఓటర్ జాబితా ప్రదర్శన

**కాసిపేట సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2 వ సాధారణ ఎన్నికలు 2025 ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో భాగంగా శనివారం రోజున ఎంపీటీసీ ల వారీగా ,ఫైనల్ ఫోటో ఓటర్ల జాబితా ఫైనల్ పోలింగ్ స్టేషన్ ల జాబితాలను మండల పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డ్ లో ప్రదర్శించడం జరిగింది అని అధికారులు తెలిపారు



## మీనాక్షి నటరాజన్‌ను కలిసిన కంది

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 6, (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీ నాక్షి నటరాజన్ ని శనివారం మహారాష్ట్ర వార్ధా లోని సేవా గ్రామ్ లో మర్యాద పూర్వకంగా ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇం చార్జి కంది శ్రీనివాస రెడ్డి భేటీ అయ్యారు. ఆదిలాబాద్ జిల్లా లో కాంగ్రెస్ పార్టీని మరింత బ లో పేతం చేయడానికి కృషి చే స్తున్న కందిని ఈ సందర్భంగా నటరాజన్ అభినందించారు.



# తెలంగాణలో పింఛన్లు పెంచే వరకు ఉద్యమం: మందకృష్ణ మాదిగ

**తాండూరు సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి)**

తెలంగాణలో పింఛన్లు పెంచే వరకు ప్రభుత్వంపై ఉద్యమాలు చేపడుతూనే ఉంటుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు .తాండూర్ తెలంగాణలో పింఛన్లు పెంచే వరకు ప్రభుత్వంపై ఉద్యమాలు చేపడుతూనే ఉంటుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు . శనివారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సభలో సన్నాహక సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రూ. 200కు పెంచారని, దశలవారీగా ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటలతోనే 2014లో అన్ని పార్టీలు వేయి రూపాయల పెన్షన్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాయని గుర్తు చేశారు. తమ పోరాటాల ఫలితంగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వెయ్యి రూపాయల పెన్షన్ పెంపు సాధ్యమైందన్నారు.అనంతరం 2019 ఎన్నికల్లో కూడా ఎమ్మార్పీఎస్ ఒత్తిడితోనే రూ. 2 వేల పెన్షన్ పెంపు సాధ్యమైందన్నారు 2023లో రూ. 4వేల పెన్షన్ను ఇస్తామని



అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 21 నెల లైనా ఆ ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులతో ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పెన్షన్ పెంపును విస్మరించడం సరికాదన్నారు. ఈ పెన్షన్ పెంపు చేపట్టే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈనెల 8న జిల్లా కలెక్టరేట్ల ముట్టడి, 20న మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధం తోపాటు దశల వారి ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య, నియోజకవర్గ ఇన్చార్జి జిలకర శంకర్, నాయకులు గణేష్, తదితరులు ఉన్నారు.

# ఆదిలాబాద్‌లో ఘణంగా గణే ష్ నిమజ్జన శోభ యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో ప్రత్యేక స్థా నాన్ని నిలబెట్టుకుందని ఈ సందర్భంగా హిందూ బంధు వులందరికీ ప్రత్యేక ధన్యవా దాలు తెలుపుతూ అదిలాబా ద్ జిల్లాకు మంచి చరిత్ర ఉంద ని కొనియాడారు. బాలగంగా ధర్ తిలక్ స్ఫూర్తితో ఘనంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించు కుంటున్నామని ప్రముఖ స్వా తంత్ర్య సమరయోధుడు , సా మాజిక సంస్కర్త అయిన లోక్ మాన్య బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో ఈ సంవత్సరం కూ డా గణేష్ ఉత్సవాలుఘనంగా నిర్వహించుకుంటున్నామనీ, గణేష్ ఉత్సవాలను ప్రజలలో ఏకత్వాన్ని, జాతీయ చైతన్యా న్ని పెంపొందించేందుకు ఒక సాధనంగా మారుస్తూ 1893 లో ప్రజా స్థాయిలో ఉత్సవాల ప్రారంభానికి పూనుకున్నారని తెలిపారు. ఈ ఉత్సవాల ము ఖ్య ఉద్దేశం ప్రజల మధ్య ఐక్య తను పెంచడం, సాంస్కృతిక చైతన్యాన్ని కలిగించడం, యు వతలో దేశభక్తిని నింపడం అని అన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా వివిధ కళా ప్రదర్శ నలు, భక్తిగీతాలు, నాటకాలు, ప్రజా ఉపన్యాసాలు, స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శాంతి భద్రతలు, ఎంతో శ్రద్ధా భక్తితో ఈ పదకొండు రోజులు ఎంతో ఘనంగా గణేషుడికి పూజలు నిర్వహించారని, ఆయా అన్ని శాఖల సమన్వ యంతో విజయవంతంగా కొన సాగుతున్నదని, నిమజ్జన శో భాయాత్ర కూడా అలాగే జర గాలని అన్నారు.భాగ్యనగరం తరువాత





అదిలాబాదుకు ప్ర త్యేక స్థానం దక్కిందని, ఆది లాబాద్ వాసులు గర్వపడాల ని, ప్రపంచ దేశాలు మన దేశం లో హిందూ ధర్మ సంస్కృతి సంప్రదాయాల పై దృష్టి సారిం చారన్నారు. మన హిందూ సాంప్రదాయం, సంస్కృతిని కా పాడుకోవాలని, యువత ఈ మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా వి ద్యార్థులు ప్రదర్శించిన సాం స్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి.

## అన్నదా కార్యక్రమంలో కలేక్టర్, ఎమ్మెల్యే

గణేష్ నిమజ్జనం సందర్భంగా జిల్లా కేంద్రంలోని మార్వాడి ధ ర్మశాల వేంకటేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహిం చి, అన్నదాన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసన సభ్యులు పాయల్ శంకర్ పా ల్గొన్నారు.



# సాంగిడి ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

## సాంగిడి గ్రామంలో సామ రూపే ష్ రెడ్డి ఆధ్వర్యంలో 150 మం దికి చికిత్స

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 6, (ప్రజా జ్యోతి)**

భారీ వర్షాల నేపథ్యంలో వివిధ రకాల వ్యాధులు వచ్చే సంద ర్భాన్ని దృష్టిలో ఉంచుకొని శని వారం బేల మండలంలోని సాం గిడి గ్రామంలో శ్రీ మోతిజీ మ హారాజ్ ఆలయంలో ఎల్ వి ప్ర సాద్ వారి సౌజన్యంతో మనిషి కి ప్రధానమైన కన్నులను దృష్టి లో ఉంచుకొని యువజన కాం గ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపా ధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వై ద్య శిబిరం ఏర్పాటు



చేయడం జరిగిందన్నారు.అయితే ఈ ఉచిత కంటి వైద్య పరీక్షకు విశే ష స్పందన లభించిందన్నారు. గ్రామంలో కంటి సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ప్రజ లు చిన్న పెద్దలు అందరూ ఈ శిబిరానికి వచ్చే కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కాగా కంటి చికిత్సలు అవసర మైన వారికి వైద్యులు తమ ఎల్ వి ప్రసాద్ ఆసుపత్రికి రావాలని సూచించారు. అనం తరం ఈ శిబిరాన్ని దృష్టిలో ఉంచుకొనియువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్య క్షులు సామ రూపేష్ రెడ్డి మా ట్లాడుతూ గ్రామంలో ఎందురో మంది కంటి సంబంధిత వ్యాధి తో బాధపడుతున్నారనే ఉద్దే శ్యంతో ఎల్ వి ప్రసాద్ ఆధ్వ ర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నా రు. కంటి శస్త్ర చికిత్స చేయా లంటే నేడు వేల రూపాయలు ఖర్చు





చేసేంత స్తోమత లేనం దున ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన వారికి కంటి పరీక్షలు చేయించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ని ర్వహించామన్నారు.అందుకే ఎల్ వి ప్రసాద్ సంస్థని గ్రామా నికి తీసుకొచ్చిఈ కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జ రిగిందని అన్నారు. ఈ శిబి రానికి సహకరించిన ఎల్ వి ప్ర సాద్ ఇనిస్టిట్యూట్ వైద్యులు ప్రణయ్, వెంకట్ రమణ, సా యి లకి గ్రామస్తులతో పాటు ఆయన తరుపున ప్రత్యేక కృ తజ్ఞతలు తెలియజేశారు. ఇం దులో అవసరమైన వారికీ కళ్ళ అద్దాలు,ముందులతో పాటు వారి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్స కూడా చేస్తా రని అన్నారు.ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు సామ నర్సారెడ్డి, దయాకర్ పటేల్, సుధాకర్, మేకల జితేందర్, మంచికంటి సాయి, దేవన్న, జగదీష్ రెడ్డి, రామ్ రెడ్డి, సతీ ష్, తదితరులు ఉన్నారు.



# ఇచ్చోడలో ఘణంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

## పోటాపోటీగా గణపతి లడ్డూల కు వేలం పాటలు

## రూ 62.1 వేల కు బాలల గణే ష్ మండలి లడ్డూ దక్కించుకు న్న మాజీ డిసిఎంఎస్ చైర్మన్



**ఇచ్చోడ, సెప్టెంబర్ 6, (ప్రజా జ్యోతి)**

ఇచ్చోడ మండల కేంద్రంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఘణంగా ప్రారంభం అయింది. సాయంత్రం 5 గంటలకు ఈ శోభాయాత్ర ప్రారంభం అయిం ది. దీనికి ముందు గా ప్రతీ గణే ష్ మండలి వద్ద ప్రత్యేక అన్న దాన ప్రసాదం కార్యక్రమం నిర్వ హించారు. భక్తులు పెద్ద ఎత్తు న తరలి వచ్చి ఈ అన్నదాన ప్రసాదం స్వీకరించారు. అనం తరం వివిధ కాలనీలలో గణేష్ మండపాల వద్ద గణేష్ లడ్డూ లకు వేలం పాటలు నిర్వహిం చారు. ఈ లడ్డూ లను వేలం పాటలో దక్కించుకునేందుకు వ్యాపారులు, నాయకులు పెద్ద ఎత్తున పోటీ పడ్డారు. హిందూ వాహిని కి చెందిన లడ్డూ ను ఎప్పుడు లేని విధంగా ఈసారి లక్షా ఇరవై వేల కు ఓ వ్యాపారి లడ్డూ ను దక్కించుకోగా బాల ల గణేష్ మండలి వద్ద శని వా రం లడ్డూ వేలం పాటకు కూడా పోటీ ఏర్పడింది. ఈ వేలం పా టలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఏనుగు మోహన్ రెడ్డి సుజాత లు పాల్గొని రూ 62,101లకు లడ్డూను దక్కించుకున్నారు. గత సంవత్సరం ఇక్కడ రూ 52,101 లకు పోగా ఈసారి రూ 62,101 లకు వేలంపాట లో ఏనుగు మోహన్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ సంద ర్భంగా బాలల గణేష్ మండల సభ్యులు మోహన్ రెడ్డి సుజా త దంపతులని శాలువాలతో ఘణంగా సత్కరించారు. ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఏనుగు కృ ష్ణారెడ్డి, గూడూరి ముత్యం రె డ్డి, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, గట్ల శ్రీనివాస్ , కత్తూరి సతీష్ కు మార్ తదితరులు పాల్గొన్నా రు. అనంతరం గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభం అయిం ది. ఈ సందర్భం గా ఇచ్చోడ సిఐ బండారి రాజు ఆధ్వర్యం లో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఘనంగా అబ్దుల్లాపూర్ మోక్ష కర్ర వినాయకుని శోభ యాత్ర



**లోకేశ్వరం సెప్టెంబర్ 6( ప్రజా జ్యోతి)**




లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో గత 11 రోజుల నుండి మోక్షకర్ర వినాయకుడు భక్తులకు దర్శనమిస్తూ కోరిన కోరికలను కొంగు బంగారం చేస్తూ ఈరోజు గ్రామంలో ప్రధాన వీధుల గుండా బాజా భజంత్రీలతో డప్పు సప్పులతో పిల్లల నృత్యలతో ఊరేగింపు శోభయాత్ర కార్యక్రమాన్ని గ్రామ కమిటీ ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు వెళ్లి రావయ్య మోక్ష కర్ర వినాయక అని భక్తులు పూజ నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

# ఝరిపూనగూడ ఆశ్రమ పాఠశాల పిఈటి రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీస్ స్పోర్ట్స్ కు ఎంపిక



**ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబర్ 6, (ప్రజా జ్యోతి)**

సివిల్ సర్వీసెస్ గేమ్స్అండ్ స్పోర్ట్స్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలో ఝరి పూన గూడ ఆ శ్రమ బాలుర ఉన్నత పాఠశా లలో పని చేస్తున్న ఫిజికల్ డై రెక్టర్ రాథోడ్ శ్రీనివాస్ రాష్ట్ర స్థాయి పోటీల కొరకు అథ్లెటిక్స్ హైజంప్, షాట్ త్రో లో ఎంపిక య్యారు. హైదరాబాద్ ఎల్బీ స్టే డియంలో జరిగే సివిల్ సర్వీస్ స్పోర్ట్స్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పలువురు శ్రీనివా స్ ను అభినందించారు.


No.08732-225848, Fax: 08732-225846, Email: dsa.adb@rediffmail.com

SA/ADB/23/AICST/2023 Date: .09.2025.

Rajesh
..tx, Coach
..khana Ground, Hyd

Sub:- DSA., Adilabad / Selection of Sri R. Srinivas ..otput, High Jump for State level Civil Services tournament –Reg:

Ref:- VC & MD, SATG/T&C/1993/2025-26 dt: 01-09-2025

With reference to the above cited, the District Sports Authority, Adi... ...cted District Level Civil Services selection trails on 6th September, 20... ...yadarshini Stadium, DSA., Adilabad to select the District team for State ...ices tournament going to be held at Hyderabad from 9th & 10th Septe...

In this connection Sri R. Srinivas ... ...o represent Adilabad District in Shotput, High Jump to participate in the ... Services tournaments to be held at Gymkhana Ground, Hy... ... September 2025.

Hence you are requested to relieve him on special Casual Lea... ...e in the State level & All India Civil Services tournaments on his own ... ...om your Department Employees Welfare fund or Sports Funds.

# యాపల్ గూడలో మున్నూరుకాపు సంఘ భవన్ లో 43,000 పలికిన గణపతి లడ్డు

## వేలం ప్రకటనలో లడ్డు కైవసంచేసుకున్న తూము రాకేష్

**ఆదిలాబాద్ టౌన్ సెప్టెంబర్6 ప్రజాజ్యోతి**

ఆదిలాబాద్ మండలం యాపల్ గూడ మున్నూరుకాపు సంఘం భవనంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి మున్నూరుకాపు గణేష్ మండల్ లడ్డు వేలం పాట కోలాహలంగా జరిగింది. ఈ వేలం పాటలో యాపాల్ గూడ మున్నూరుకాపు వాసి తూము రాకేష్ రూ.43,000 వేలం పాట పాడి లడ్డు కైవసం చేసుకున్నారు. కులస్టులు వారికి మహా గణేష్ ని కృపా కటాక్షం ఎల్లప్పుడు ఉండాలని మహా గణనాథుని ప్రార్థిస్తూ వారికి మున్నూరుకాపు సంఘము గణేష్ మండల్ తరపున ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాపల్ గూడ మున్నూరుకాపు సంఘం కులస్తులు పాల్గొన్నారు.

## కలమడుగు గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా శీర్ష.

**జన్నారం,సెప్టెంబర్6(ప్రజాజ్యోతి)**

మండలంలోని కలమడుగు తెలంగాణ బ్యాంకు మేనేజర్ గా కె.శీర్ష శనివారం రోజున బాధ్యతలు స్వీకరించారు.ఇంతకముందు పనిచేసిన మేనేజర్ మోహన్ రెడ్డి బదిలీపై కుబీర్ మండలం కు వెళ్లగా ఆయన స్థానంలో మండలంలోని ఇంధనపెల్లి గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్ గా బాధ్యతలు నిర్వర్తించిన శీర్ష కలమడుగు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించారు. మేనేజర్ శీర్ష భర్త మండల కేంద్రంలో దంత వైద్యుడు డాక్టర్ సుమన్.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖాతాదారులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.



# అట్టహాసంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర

## యువకుల కేరింతలతో మార్మోగిన నిర్మల్ వీధులు



**నిర్మల్ టౌన్ సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి**

నిర్మల్ పట్టణంలో వినాయక నిమజ్జన శోభాయాత్రను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంబించారు. పట్టణంలోని బుదవార్ పేట్, గాంధీనగర్ లో ఒకటి, రెండు, మూడు, నాల్గు నెంబర్ ల వద్ద వినాయక నిమజ్జన శోభాయాత్ర ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జన శోభాయాత్ర నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిలా, పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డు ఎక్కిన రైతులు

## రోడ్డు పై బైఠాయించి రాస్తారో కో, ధర్నా

**కడెం,సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి):**

నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు రోడ్డెక్కారు. కడెం మం డల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద ప్రధాన రహ దారిపై బైఠాయించి రైతులు ధర్నా, రాస్తారోకో నిర్వహించా రు. యూరియా కావాలని డి మాండ్ చేస్తూ, ప్రభుత్వం కు వ్యతిరేకంగా నినాదాలు చేశా రు. రైతుల ధర్నాతో ఎక్కడి క క్కడ వాహనాలు నిలిచి పో యాయి. ఈ సందర్భం గా రైతులు మాట్లాడుతూ యూరి యా కొరతతో తమ పొలాలు ఎండిపోయే పరిస్థితికి వచ్చా యంటూ ఆవేదన వ్యక్తం చేశా రు. తాము పొలాలను వదిలేసి ఆఫీసులో చుట్టూ యూరియా కోసం తిరుగుతుంటే మా పొ లాలు నాశనం అవుతున్నాయ ని అని రైతులు ఆందోళన వ్య క్తం చేశారు. ఇప్పటికైనా సమ స్య పరిష్కరించాలని, తగిన యూరియా సరఫరా చేయాల ని, లేని



పక్షంలో జిల్లా వ్యాప్తం గా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించా రు. ఈ విషయం తెలుసుకున్న కడెం తహసిల్దార్ ప్రభాకర్, మండల వ్యవసాయ అధికారి దినేష్ ఘటనా స్థలానికి చేరు కొని యూరియా లోడ్ రావడా నికి కొంత ఆలస్యం అవుతుంద ని, యూరియా కొరత సమ స్యను తప్పనిసరిగా పరిష్క రిస్తామని హామీ ఇవ్వడంతో రై తులు ధర్నా విరమించారు.

# హైదరాబాద్ లో సింగరేణి సూపర్ స్పెషలిటీ ఆసుపత్రిని స్వాగతించిన విశ్రాంత ఉద్యోగులు

**మంచిర్యాల ,6,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

హైదరాబాద్ లో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సింగరేణి సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నిర్ణయాన్ని విశ్రాంత ఉద్యోగులు స్వాగతించారు .గత కొన్ని సంవత్సరాలుగా అనేక సార్లు గుర్తింపు కార్మిక సంఘం, రిటైర్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు హైదరాబాద్, వరంగల్ ,కరీంనగర్, ఖమ్మం లాంటి పట్టణాల్లో నివసిస్తున్న విశ్రాంత ఉద్యోగులు ఔట్ పేషంట్ వైద్యం కొరకు తాము పని చేసిన ప్రాంతాల్లోని సింగరేణి హాస్పిటల్స్ తరలి వచ్చి బిపి, షుగర్ మందులు తీసుకోవడం వయస్సుతో పాటు తక్కువ పెన్షన్ వలన అష్టకష్టాలు పడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు.అలాగే కార్పొరేట్ వైద్యం కొరకు పని చేసే ఉద్యోగులతో పాటు రిటైర్డ్ ఉద్యోగులకు సింగరేణి యాజమాన్యం ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ చెల్లించడం సింగరేణి యాజమాన్యంపై ఆర్థిక భారం పెరుగుతుందని ఇందుకు శాశ్వత పరిష్కారం కొరకు పని చేసే ఉద్యోగులకు,రిటైర్డ్ ఉద్యోగులకు కార్పొరేట్ వైద్యం అందించే దిశలో సింగరేణి యాజమాన్యం సూపర్




స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్ లో నెలకొల్పాలని నిర్ణయించి ఆసక్తి గల సంస్థల నుంచి పూర్తిగా కొనడం లేదా లీజ్ కొరకై హాస్పిటల్ భవనం, మౌలిక సదుపాయాల గురించి ఆహ్వానం పలికిందన్నారు . దీని వలన పని చేసే ఉద్యోగులతో పాటు రిటైర్డ్ ఉద్యోగ కుటుంబాలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. గత ఏప్రిల్ నెలలో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో మానవతావాది సింగరేణి చైర్మన్%ڈ%మేనేజింగ్ డైరెక్టర్ బలరాం రిటైర్డ్ ఉద్యోగులు సింగరేణి ఇన్–పేషంట్ వైద్యం తీసుకుంటే నిమ్స్ టారిఫ్ ప్రకారం సి పి ఆర్ ఎస్ కార్డు నుంచి 40 శాతం రికవరీ నిలుపుదల చేస్తామని హామీ మేరకు త్వరగా ఉత్తర్వులు జారీ చేయాలని, హైదరాబాద్ లో నెలకొల్పే సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో విశ్రాంత ఉద్యోగులకు అన్ని రకాల ఉచిత వైద్యం అందించాలని కోరారు. ,హైదరాబాద్ లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం కృషి చేసిన సింగరేణి సిఎం.డి బలరాం, డైరెకర్ (పా) గౌతమ్ పో ట్రూ ,గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాం చందర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్, విజయ బాబు, కృతజ్ఞతలు తెలిపారు.

# సెప్టెంబర్ 17 న రక్తదాన శిబిరాలు నిర్వహించండి... .కాసర్ల శ్రీనివాస్ తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు

**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి**

భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన ఈనెల 17 న జరుగుతున్న సందర్భంగా మంచిర్యాల ఆసిఫాబాద్ పెద్దపెల్లి జిల్లాల వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి మంచిర్యాల జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకుకు అందజేయాలని కాసర్ల శ్రీనివాసు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో ఉమ్మడి ఆదిలాబాద్ ఉమ్మడి కరీంనగర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన 822 మంది తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు నిత్యం రక్తం ఎక్కించుకుంటూ వైద్యం పొందుతున్నారనీ ఈ వ్యాధిగ్రస్తులకు రక్త నిలువలు లేక మృత్యువుతో పోరాడుతున్నారు కావున భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు రక్తదాన శిబిరాలు నిర్వహించి ఈ వ్యాధిగ్రస్తులకు ప్రాణబిక్ష పెట్టగలరని కోరారు. రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలోని అవసరం ఉన్న ప్రతి పేషెంట్ కు తల సేమియా వ్యాధిగ్రస్తులకు బ్లడ్ బ్యాంకు ద్వారా ఉచితంగా రక్తము అందజేయబడుతుంది ఇది రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు మాత్రమే ఉచితంగా అందించబడుతుంది కావున ప్రతి ఒక్కరూ స్పందించి ముందుకు రావాలని ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యకర్తలను ప్రజలను కోరారు.



# పిసిసి చీఫ్ సంవత్సరం పూర్తి సందర్భంగా ఆదిలాబాద్లో సంబరాలు పాల్గొన్న మంత్రి సీతక్క





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 6, (ప్రజా జ్యోతి)**

టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొ మ్మ మహేష్ కుమార్ గౌడ్ ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదిలాబాద్ లోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీస్ లో శనివారం సంబురా లు జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క పాల్గొ న్నారు. మంత్రి సీతక్క తో కల సి కంది శ్రీనివాస రెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీ మరిన్ని విజయాలు సాధించాలని మం త్రి సీతక్క ఆకాంక్షించారు.కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మ హేష్ కుమార్ గౌడ్ సూచనలు, సలహాలు పాటిస్తూ కాంగ్రెస్ పా ర్టీ ని మరింత బలోపేతం చేస్తా నని తెలిపారు. ఇందులో పులి అనిల్ కుమార్, ఓట్నాక్ తిరు పతి, సుగుణక్క, గుడిపెల్లి నగే ష్, భూపెల్లి శ్రీధర్, కృష్ణ రెడ్డి, జాంటి, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల మందు పిచికారీ.

లక్షెట్టిపేట సెప్టెంబర్ 06,(ప్రజాజ్యోతి): మున్సిపల్ ఏరియా లోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గ్రుహాల్లో ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, దోమలు ప్రభలకుండా జాతీయకీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం లో భాగంగా మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత ఆదేశాల మేరకు వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ ఆద్వర్యంలో శనివారం అన్ని హాస్టల్స్ లో అల్ఫాసైఫర్ మైత్రిన్ అనే దోమల మందును పిచికారీ చేసినట్లు డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సీజన్ లో మొదటి రౌండ్ వేసిన 45 రోజుల తర్వాత ఈరోజు తిరిగి రెండవ రౌండ్ లో దోమల మందును పిచికారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, హెచ్ఈఓ లక్మణ్ స్వామి హెల్త్ అసిస్టెంట్ లు ఇసాక్, గఫూర్, ఏఎన్ఎం లు సారా జ్యోతి, చిలుకమ్మ , కాంట్రాక్టర్ మొండయ్య , ఆశావర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



# కలమడుగు గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా శీర్ష



**జన్నారం,సెప్టెంబర్6(ప్రజాజ్యోతి)**

మండలంలోని కలమడుగు తెలంగాణ బ్యాంకు మేనేజర్ గా కె.శీర్ష శనివారం రోజున బాధ్యతలు స్వీకరించారు.ఇంతకముందు పనిచేసిన మేనేజర్ మోహన్ రెడ్డి బదిలీపై కుబీర్ మండలం కు వెళ్లగా ఆయన స్థానంలో మండలంలోని ఇంధనపెల్లి గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ అసిస్టెంట్ గా బాధ్యతలు నిర్వర్తించిన శీర్ష కలమడుగు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించారు. మేనేజర్ శీర్ష భర్త మండల కేంద్రంలో దంత వైద్యుడు డాక్టర్ సుమన్.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖాతాదారులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## హైదరాబాద్ లో సింగరేణి సూపర్ స్పెషలిటీ ఆసుపత్రిని స్వాగతించిన విశ్రాంత ఉద్యోగులు

**మంచిర్యాల ,6,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

హైదరాబాద్ లో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సింగరేణి సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నిర్ణయాన్ని విశ్రాంత ఉద్యోగులు స్వాగతించారు .గత కొన్ని సంవత్సరాలుగా అనేక సార్లు గుర్తింపు కార్మిక సంఘం, రిటైర్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు హైదరాబాద్, వరంగల్ ,కరీంనగర్, ఖమ్మం లాంటి పట్టణాల్లో నివసిస్తున్న విశ్రాంత ఉద్యోగులు ఔట్ పేషంట్ వైద్యం కొరకు తాము పని చేసిన ప్రాంతాల్లోని సింగరేణి హాస్పిటల్స్ తరలి వచ్చి బిపి, షుగర్ మందులు తీసుకోవడం వయస్సుతో పాటు తక్కువ పెన్షన్ వలన అష్టకష్టాలు పడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు.అలాగే కార్పొరేట్ వైద్యం కొరకు పని చేసే ఉద్యోగులతో పాటు రిటైర్డ్ ఉద్యోగులకు సింగరేణి యాజమాన్యం ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ చెల్లించడం సింగరేణి యాజమాన్యంపై ఆర్థిక భారం పెరుగుతుందని ఇందుకు శాశ్వత పరిష్కారం కొరకు పని చేసే ఉద్యోగులకు,రిటైర్డ్ ఉద్యోగులకు కార్పొరేట్ వైద్యం అందించే దిశలో సింగరేణి యాజమాన్యం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్ లో నెలకొల్పాలని నిర్ణయించి ఆసక్తి గల సంస్థల నుంచి పూర్తిగా కొనడం లేదా లీజ్ కొరకై హాస్పిటల్ భవనం, మౌలిక సదుపాయాల గురించి ఆహ్వానం పలికిందన్నారు . దీని వలన పని చేసే ఉద్యోగులతో పాటు రిటైర్డ్ ఉద్యోగ కుటుంబాలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. గత ఏప్రిల్ నెలలో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో మానవతావాది సింగరేణి చైర్మన్%డ%మేనేజింగ్ డైరెక్టర్ బలరాం రిటైర్డ్ ఉద్యోగులు సింగరేణి ఇన్-పేషంట్ వైద్యం తీసుకుంటే నిమ్స్ టారిఫ్ ప్రకారం సి పి ఆర్ ఎస్ కార్డు నుంచి 40 శాతం రికవరీ నిలుపుదల చేస్తామని హామీ మేరకు త్వరగా ఉత్తర్వులు జారీ చేయాలని, హైదరాబాద్ లో నెలకొల్పే సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో విశ్రాంత ఉద్యోగులకు అన్ని రకాల ఉచిత వైద్యం అందించాలని కోరారు. ,హైదరాబాద్ లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కోసం కృషి చేసిన సింగరేణి సిఎం.డి బలరాం, డైరెకర్ (పా) గౌతమ్ పో ట్రూ ,గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాం చందర్ రావు, ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్, విజయ బాబు,ఉమాకర్, నర్సింగ్ రావు,బంగారు రాజయ్య లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# స్వంత ఇంటి కల కోసం జరిగే అభిప్రాయ ఓటింగ్ లో సింగరేణి ఉద్యోగులు పాల్గొనాలి

### లాభాల ప్రకటన వాటా చెల్లింపు కోసం ఈ నెల 15న ధర్నా

### సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు, రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి





**మంచిర్యాల ,6,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

స్వంత ఇంటి కల కోసం జరిగే అభిప్రాయ ఓటింగ్ లో సింగరేణి ఉద్యోగులు పాల్గొనాలని, అలాగే ,సింగరేణిలో లాభాల ప్రకటన వాటా చెల్లింపు కోసం ఈ నెల 15న తమ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో కూడా పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు, రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి కోరారు . శ్రీరాంపూర్ లోని ఇందారం- 1ఎ గని లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సిరికొండ శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం గేట్ మీటింగ్ ను నిర్వహించారు . ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 15వ తేదీన లాభాలు ప్రకటించాలని 35 శాతం వాట చెల్లించాలని డిమాండ్ చేస్తూ అన్ని జనరల్ మేనేజర్ల కార్యలయాల ముందు తాము చేపట్టిన ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ నెల 11 మరియు 12 తేదీలలో స్వంత ఇంటి పథకంపై సిఐటియు నిర్వహిస్తున్న " స్వంత ఇల్లు కోసం కార్మికుల అభిప్రాయ సేకరణ" లో భాగంగా నమూనా బ్యాలెట్ నిర్వహిస్తున్నందున దీనికి అనుకూలంగా కార్మికులు యూనియన్ లకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని యాజమాన్యానికి ప్రభుత్వానికి తమ కల నెరవేర్చకపోతే దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధమనే సూచనలు పంపించాలన్నారు . ఒకవైపు ప్రతిపక్షాలు ఆందోళనలు, ధర్నాలకు పిలుపునిస్తుంటే దసరా దగ్గర పడుతున్న ఇంకా లాభాల వాటా ప్రకటన చేయకపోవడం ఏమిటని అన్నారు . సింగరేణి లోని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు సిగ్గుచేటని వెంటనే యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటన చేసి కార్మికులకు చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు . యాజమాన్యంపై గతంలో పోరాటాలు చేసిన గుర్తింపు ప్రాథమిక సంఘాల నాయకులు ఇప్పుడు వినతి పత్రాలకు పరిమితమయ్యారని, ఇప్పటికైనా అన్ని సంఘాలను కలుపుకొని యాజమాన్యంపై పోరాటం చేద్దామని పిలుపు నిచ్చారు . ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, వెంగళ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కిషన్ రెడ్డి, నవీన్, ఐత శ్రీనివాస్, షేక్ షావలి,మొయినుద్దీన్, ఇప్ప నరేష్, వినయ్, సుదీర్ మరియు ఇతర నాయకులు పిట్ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వాల్ పోస్టర్ కూడా విడుదల చేయటం జరిగింది. శ్రీరాంపూర్ లోని ఐ కే -1ఎ గని వద్ద గేట్ మీటింగ్ సందర్భంగా సొంత ఇంటి పథకంపై బ్యాలెట్ నమూనా వాల్పోస్టర్ను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి మరియు కార్మికుల చేత ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, వెంగళ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కిషన్ రెడ్డి, నవీన్, ఐత శ్రీనివాస్, షేక్ షావలి,మొయినుద్దీన్, ఇప్ప నరేష్, వినయ్, సుదీర్ ఇతర నాయకులు పాల్గొన్నారు .

## స్వంత ఇంటి కల కోసం జరిగే అభిప్రాయ ఓటింగ్ లో సింగరేణి ఉద్యోగులు పాల్గొనాలి

**మంచిర్యాల ,6,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

స్వంత ఇంటి కల కోసం జరిగే అభిప్రాయ ఓటింగ్ లో సింగరేణి ఉద్యోగులు పాల్గొనాలని, అలాగే ,సింగరేణిలో లాభాల ప్రకటన వాటా చెల్లింపు కోసం ఈ నెల 15న తమ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో కూడా పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు, రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి కోరారు . శ్రీరాంపూర్ లోని ఇందారం- 1ఎ గని లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సిరికొండ శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం గేట్ మీటింగ్ ను నిర్వహించారు . ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజా రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 15వ తేదీన లాభాలు ప్రకటించాలని 35 శాతం వాట చెల్లించాలని డిమాండ్ చేస్తూ అన్ని జనరల్ మేనేజర్ల కార్యలయాల ముందు తాము చేపట్టిన ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ నెల 11 మరియు 12 తేదీలలో స్వంత ఇంటి పథకంపై సిఐటియు నిర్వహిస్తున్న " స్వంత ఇల్లు కోసం కార్మికుల అభిప్రాయ సేకరణ" లో భాగంగా నమూనా బ్యాలెట్ నిర్వహిస్తున్నందున దీనికి అనుకూలంగా కార్మికులు యూనియన్ లకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని యాజమాన్యానికి ప్రభుత్వానికి తమ కల నెరవేర్చకపోతే దీర్ఘకాలిక పోరాటానికి సిద్ధమనే సూచనలు పంపించాలన్నారు . ఒకవైపు ప్రతిపక్షాలు ఆందోళనలు, ధర్నాలకు పిలుపునిస్తుంటే దసరా దగ్గర పడుతున్న ఇంకా లాభాల వాటా ప్రకటన చేయకపోవడం ఏమిటని అన్నారు . సింగరేణి లోని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు సిగ్గుచేటని వెంటనే యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటన చేసి కార్మికులకు చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు . యాజమాన్యంపై గతంలో పోరాటాలు చేసిన గుర్తింపు ప్రాథమిక సంఘాల నాయకులు ఇప్పుడు వినతి పత్రాలకు పరిమితమయ్యారని, ఇప్పటికైనా అన్ని సంఘాలను కలుపుకొని యాజమాన్యంపై పోరాటం చేద్దామని పిలుపు నిచ్చారు . ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, వెంగళ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కిషన్ రెడ్డి, నవీన్, ఐత శ్రీనివాస్, షేక్ షావలి,మొయినుద్దీన్, ఇప్ప నరేష్, వినయ్, సుదీర్ మరియు ఇతర నాయకులు పిట్ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వాల్ పోస్టర్ కూడా విడుదల చేయటం జరిగింది. శ్రీరాంపూర్ లోని ఐ కే -1ఎ గని వద్ద గేట్ మీటింగ్ సందర్భంగా సొంత ఇంటి పథకంపై బ్యాలెట్ నమూనా వాల్పోస్టర్ను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి మరియు కార్మికుల చేత ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్, వెంగళ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కిషన్ రెడ్డి, నవీన్, ఐత శ్రీనివాస్, షేక్ షావలి,మొయినుద్దీన్, ఇప్ప నరేష్, వినయ్, సుదీర్ ఇతర నాయకులు, పాల్గొన్నారు .



# ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల మందు పిచికారీ.




**లక్షెట్టిపేట సెప్టెంబర్ 06,(ప్రజాజ్యోతి):**

ముస్సిపల్ ఏరియా లోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, దోమలు ప్రభలకుండా జాతీయకీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం లో భాగంగా మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత ఆదేశాల మేరకు వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ ఆద్వర్యంలో శనివారం అన్ని హాస్టల్స్ లో అల్ఫాసైఫర్ మైత్రిన్ అనే దోమల మందును పిచికారీ చేసినట్లు డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సీజన్ లో మొదటి రౌండ్ వేసిన 45 రోజుల తర్వాత ఈరోజు తిరిగి రెండవ రౌండ్ లో దోమల మందును పిచికారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, హెచ్ఈఓ లక్మణ్ స్వామి హెల్త్ అసిస్టెంట్ లు ఇసాక్, గఫూర్, ఏఎన్ఎం లు సారా జ్యోతి, చిలుకమ్మ , కాంట్రాక్టర్ మొండయ్య , ఆశావర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి రామకృష్ణాపురం కు పదోన్నతిపై నూతన డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన ..... డా.రఘు కుమార్ ను ఘనంగా సత్కరించిన ఐఎన్టీయూసీ శ్రేణులు

**మంచిర్యాల ,6,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

ఏరియా ఆసుపత్రి రామకృష్ణాపురం కు పదోన్నతిపై నూతన డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా.రఘు కుమార్ ను ఐఎన్టీయూసీ శ్రేణులు ఘనంగా సత్కరించినట్లు శ్రీరాంపూర్ ఏరియ ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు శనివారం ఇక్కడ తెలిపారు . ఈ కార్యక్రమం ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా యూనియన్ బెల్లంపల్లి రీజియన్ ఇంచార్జ్ కాంపెల్లి సమ్మయ్య పాల్గొన్నారు . నాయకులు డా. రఘు కుమార్ కు పూలబొని ఇచ్చి , శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా జెట్టి శంకర్రావు, కాంపెల్లి సమ్మయ్య లు మాట్లాడుతూ,బెల్లంపల్లి నుంఛి శ్రీరాంపూర్ వరకు కార్మికులు ఆధారపడే రామకృష్ణాపురం ఏరియా హాస్పిటల్ ప్రాధాన్యతను వివరించారు. గని ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర చికిత్స అందించడం, తీవ్ర పరిస్థితులలో కరీంనగర్, హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్స్‌కు తక్షణమే రిఫర్ చేయడంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు .అలాగే, ఏరియా హాస్పిటల్‌లో వైద్యుల కొరత, పారామెడికల్



సిబ్బంది లోపం లేకుండా తగిన నియామకాలు జరిపి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మందుల కొరత లేకుండా నాణ్యమైన వైద్యం అందించాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి ఫిట్ సెక్రెటరీ మేకల రాజయ్య, సెంట్రల్ కమిటీ మెంబర్లు కొలిపాక సమ్మయ్య, దేవి భూమయ్య, గరిగ స్వామి, జీవన్ జోయల్,తిరుపతి రాజు, లేగల శ్రీనివాసు, ఏరియా నాయకులు వెంకటేష్, మనోజ్, తిరుపతి ఫిట్ సెక్రటరీస్ గోపాల్ రెడ్డి, నంబయ్య. నాయకులు మహేందర్ రెడ్డి, శ్రీకాంత్, సృజన్, సురేందర్ పాల్గొన్నారు.

# సంకల్ప్ ప్రత్యేక కార్యక్రమం చట్టాలపై అవగాహన

కొమురం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 ప్రజా జ్యోతి

జిల్లా మహిళా సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో 10 రోజులపాటు జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యువరాజు అన్నారు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి మండలం బెండార లోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా మహిళా, సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త శారద లతో కలిసి హాజరయ్యారు సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో అణిచివేతకు గురవుతున్న వర్గాలలోని మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకొని అణిచివేతను అధిగమించేందుకు ముందుకు రావాలని తెలిపారు. రాజ్యాంగం చట్టాల ద్వారా కొన్ని ప్రత్యేక హక్కులను కల్పించిందని, వరకట్న వేధింపుల నిషేధ చట్టం, బాల్యవివాహాల నిషేధం, ఫోక్సో, మహిళల అక్రమ రవాణా, లింగ సమానత్వం, ప్రాథమిక హక్కుల తో పాటు నూతనంగా అమలులోకి వచ్చిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రస్తుతం ప్రతి రంగంలో మహిళలు రాణిస్తున్నారని, అంతరిక్షం వరకు వెళ్లే ఆత్మస్థైర్యం, ఓర్పు మహిళలకు సొంతమని అన్నారు. అక్షరాస్యత, పాలన, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో ప్రాతినిధ్యం వహిస్తూ మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఆరోగ్యం, విద్య, పౌష్టిక ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. బేటి బచావో-బేటి పడావో కార్యక్రమాల ద్వారా బాలికల సంరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మహిళల సంక్షేమం కోసం హెల్ప్ లైన్ నంబర్లు 1098, 181, 112, 14567, 1930, 100 వంటి వాటిపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ దేవేందర్, వాంకిడి కళాశాల ప్రిన్సిపల్ చంద్రయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎ.ఐ. విధానంలో బోధన ద్వారా విద్యార్థులకు చేరువలో మరింత పరిజ్ఞానం

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 ప్రజా జ్యోతి**

ఎ. ఐ. విధానంలో బోధన ద్వారా విద్యార్థులకు మరింత సాంకేతిక



పరిజ్ఞానాన్ని అందించడం జరుగుతుందని కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాణి మండలం గంభీరావుపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, రికార్డులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులను పరిశీలించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎ. ఐ. విధానంలో విద్యా బోధన ద్వారా విద్యార్థులకు మరింత విషయ పరిజ్ఞానాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ లో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పౌష్టిక ఆహారం ఆవశ్యకతపై ప్రజలకు వివరించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ ప్రక్రియను పరిశీలించారు. వర్షాకాలం అయినందున వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, సకాలంలో పౌష్టిక ఆహారం అందించడంతో పాటు సమయానుసారంగా వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# బిసి పోస్ట్ మెట్రిక్ వార్డెన్ ను విధుల నుండి తొలగించాలి

బీసీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ముందు వామపక్ష విద్యార్థి సంఘాల ధర్నా.

బీసీ డీడీ పురుషోత్తం వినతిపత్రం

పీ డీ ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీకాంత్,

యూ ఎస్ ఎఫ్ ఐ మిట్టపల్లి తిరుపతి జిల్లా కార్యదర్శి.




**లక్షట్టిపేట సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):**

బీసీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో వార్డెన్ బొడ్డు శ్రీనివాస్ ను విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని పీ డీ ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీకాంత్ అన్నారు. బొడ్డు శ్రీనివాస్ విధుల పట్ల నిర్లక్ష్యం ఉండడంతో నిన్న రాత్రి పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో విద్యార్థుల పైన బయట వ్యక్తులు వచ్చి దాడి చేయడం జరిగింది అన్నారు. దీనికి ప్రధాన కారణం విధుల పట్ల నిర్లక్ష్యం ఉండడంతో సమయపాలన పట్టించుకోకపోవడం వలనే నిన్న రాత్రి ఈ సంఘటన జరిగిందని ఆయన పేర్కొన్నారు. దీనిపైన పోలీస్ శాఖ వచ్చి సంబంధిత వార్డెన్ కు ఫోన్ చేసినప్పటికీ కూడా స్పందించ లేదని ఆయన అన్నారు. అంతేకాకుండా హాస్టల్లో శుభ్రత లేనటువంటి పరిస్థితి ఉందన్నారు.

మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని పిల్లల ద్వారా తెలిపారు. కాబట్టి తక్షణమే సంబంధిత అధికారులు బిసి డిడి మరియు కలెక్టర్ స్పందించి విధులను పట్ల నిర్లక్ష్యం ఉన్న వార్డెన్ బొడ్డు శ్రీనివాస్ శాశ్వతంగా తొలగించాలని, కేసులు నమోదు చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో యూ ఎస్ ఎఫ్ ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ గీతాంజలి, పీ డీ ఎస్ యూ జిల్లా నాయకులు కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# డైరెక్టర్ ( ఈ అండ్ ఎం ) కు సింగరేణి బిసి అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సన్మానం



**మంచిర్యాల ,6,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

నూతనంగా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ ( ఈ అండ్ ఎం ) మోకాళ్ళ తిరుమలరావు ను సింగరేణి బిసి అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్పొరేట్ కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు . డైరెక్టర్ కు పూలగుచ్చము ఇచ్చి శాలువతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో కార్పొరేట్ లైసెన్ ఆఫీసర్ వేముల మురళి డిజిఎం గారు సింగరేణి బీసీ అండ్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమీరిశెట్టి నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు వెన్నం వెంకటేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి నల్ల పూరి రమేష్, ఉపప్రధాన కార్యదర్శి కెవి ప్రకాష్, సెంట్రల్ కమిటీ సభ్యులు వెంకట స్వామి, చింతకింద శ్రీనివాస్ ,పి శంకర్ ,జె వెంకటేశ్వర్లు,బాలకృష్ణ, బ్రాంచ్ కమిటీ నాయకులు వెంకటరమణ, వేణు, రామ్ చందర్ శ్రవణ్ కుమార్ గౌడ్ సంతోష్ మహిళా కమిటీ సభ్యులు ప్రియాంక ఆశా దేవి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ తాండూర్ వారి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘన సన్మానం.. . .




**తాండూర్ సెప్టెంబర్06( ప్రజాజ్యోతి)**

వనిత సిందూర్ క్లబ్ తాండూర్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు చేసి గుప్తా జయంతి వారోత్సవాల సందర్భంగా శనివారం ఐబి తాండూర్ లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో జర్నలిస్టులకు ఘన సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా జర్నలిస్టులకు శాలువా కప్పి మొక్కలు ఇచ్చి జ్ఞాపికలు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా107 ఏ కార్పొరేట్ వైస్ చైర్మన్ కే సంతోష్ కుమార్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బోనగిరి చంద్రశేఖర్ వాసవి క్లబ్ తాండూర్ అధ్యక్షులు మైలారపు మధుసూదన్ కార్యదర్శి మని కృష్ణ కోశాధికారి రాచకొండ మహేష్ వాసవి వనిత సింధూర్ క్లబ్ అధ్యక్షురాలు కేశెట్టి సువర్ణ కార్యదర్శి కోడిప్యాక మాధురి కోశాధికారి రాచకొండ కల్పన మాజీ అధ్యక్షులు కాసం భాస్కర్ వూటూరి నరేష్ మాచుకరి సంతోష్ కొంకుముట్టి స్వప్న పుల్లూరి సంతోష్ గందె శ్రీదేవి గందె శిరీష కొంకుముట్టి సాహితీ కాసం సునీత తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 28 వ వార్డు లక్ష్మి నగర్ కాలనీలో కొత్త స్ట్రీట్ లైట్ల ఏర్పాటు

**మంచిర్యాల ,6,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 28 వ వార్డు లక్ష్మి నగర్ కాలనీలో శనివారం కొత్త స్ట్రీట్ లైట్ల ఏర్పాటు చేశారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 28 వ వార్డు లక్ష్మి నగర్ కాలనీలో ని రోడ్ నెంబర్ 5/3 లో రెండు విద్యుత్ పోల్స్ కు కాలిపోయిన స్ట్రీట్ లైట్స్ స్థానంలో కొత్తవి పెట్టాలని ఆ ప్రాంత ప్రజలు చేసిన విజ్ఞప్తి మేరకు మంచిర్యాల కార్పొరేషన్ ఇంచార్జ్ ఇంజనీర్ రాజేందర్ పోల్స్ కు కొత్త స్ట్రీట్ లైట్ లను ఏర్పాటు చేయించారు .మంచిర్యాల కార్పొరేషన్ ఇంచార్జ్ ఇంజనీర్ రాజేందర్ కు , విద్యుత్ సిబ్బందికి మంచిర్యాల జిల్లా లక్ష్మి నగర్ కాలనీ,సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, సీ నియర్ సిటిజెన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపార





# మేడిపల్లి పాపయ్యకు నివాళులు అర్పించిన నాయకులు..

మందమర్రి , సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి):
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ తండ్రి మేడిపల్లి పాపయ్య 85 అనారోగ్యంతో మంచిర్యాల ప్రవేట్ ఆసుపత్రిలో శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. పాపయ్య మృతదేహాన్ని స్వగ్రామమైన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం రామన్న పల్లికి తరలించి శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు జంగిల్ రవీందర్, ఎఐటియుసి నాయకులు సలేంద్ర సత్యనారాయణ, డాక్టర్ రాజా రమేష్, సివి రమణ, పెంద్రి రాజిరెడ్డి, అబ్బాస్, బడికేల సంపత్, కొంగల తిరుపతి రెడ్డి, సూరిబాబు, ఈశ్వర్, బెల్లం అశోక్,



సీపల్లి సాగర్, బెల్లం అరుణ్, సంతోష్, ముస్తఫా, శ్రీకాంత్, నవీన్ లు పాపయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేడిపల్లి సంపత్, మేడిపల్లి మల్లేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కొమురం భీం ఆసిఫాబా ద్ జిల్లాలోని ఆసుపత్రు ల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్యుల పోస్టుల భర్తీ

**తెలంగాణ వైద్య విధాన పరిషత్ జిల్లా పర్యవేక్షణ అధికారి అవినాష్ కుమార్ అరిశె**

**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపతరుల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్యుల పోస్టుల భర్తీ చేయనున్నట్లు తెలంగాణ వైద్య విధాన పరిషత్ జిల్లా పర్యవేక్షణ అధికారి అవినాష్ కుమార్ అరిశె శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని సామజిక అస్పత్రులు సిర్పూర్ టౌన్, బెజ్జూర్, కాగజ్నగర్, తిర్యాని, వాంకిడి, జైనూర్ లో ఉన్నా కాస్ స్పెషలిస్ట్, గైనకాలజిస్ట్, పీడియాట్రిక్, జనరల్ మెడిసిన్, జనరల్ డ్యూటీ డాక్టర్ పోస్టులు కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. దీనికిగాను అభ్యర్థులకు ఈనెల 11న ఉదయం 10:30 గంటలకు వాక్-ఇన్ -ఇంటర్వ్యూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రములతో నేరుగా ఇంటర్వ్యూకి హాజరు కావాలని కోరినారు. స్పెషలిస్ట్ డాక్టర్లకు రూ.1 లక్ష , జనరల్ డాక్టర్లకు రూ.52351/- వేతనము చెల్లించనున్నారన్నారు.

# పింఛన్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మందకృష్ణ మాదిగ





జైపూర్: సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)

పింఛన్లు పెంచాలని ప్రభుత్వాన్ని మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు,జైపూర్ మండలంలోని దుబ్బ పల్లి గ్రామ సమీపంలో ఉన్న ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు సమావేశంలో హాజరయ్యారు,ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో అధికారంలోకి వస్తే వికలాంగులకు 6000 వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు చేయూత,4000 రూపాయలు పింఛన్లు పెంచుతారని హామీ ఇచ్చి నేటికీ 21 నెలలు అవుతున్న ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు,ప్రతి పక్షంలో ఉన్న కేసీఆర్ అసెంబ్లీలో ఏనాడు పెన్షన్ల కోసం మాట్లాడిన దాకలాలు లేవని ప్రశ్నించారు,మరి ఏ ప్రభుత్వం వితంతువులకు వృద్ధులకు వికలాంగులకు అండగా ఉంటుందని అన్నారు, హామీ ఇచ్చి మరిచిపోతే మేము ఇవ్వడం ఊరుకునే పరిస్థితి లేదని అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా పింఛన్లు పెంచకపోతే సెప్టెంబర్లో భారీ ఉద్యమం నిర్వహిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఇప్పటికైనా అందర్నీ గుర్తించి పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జలంపల్లి శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇరిగిరాల మల్లేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జలంపల్లి రాకేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి నిట్టూరి జనార్దన్ మాదిగ,ఎమ్మెస్ ఎఫ్ జిల్లా ఇన్చార్జి చిప్పకుర్తి సతీష్ మాదిగ,వీహెచ్పీఎస్ జిల్లా నాయకులు అద్దూరి సమ్మన్న,దేవ సత్తన్న దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జన శోభయాత్ర లో పాల్గొన్న మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

మంచిర్యాల ,6,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ): మంచిర్యాల జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జనం సందర్భంగా హిందూ ఉత్సవ సమితి మంచిర్యాల పట్టణంలోని ముక్కారం చౌరస్తాలో నిర్వహించిన గణపతి నిమజ్జన శోభయాత్ర లో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ లు పాల్గొన్నారు .ఈ సందర్భాంగా హిందూ ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన వేదిక మీద శాస్త్రీయ నృతం చేసిన బాలికను మెచ్చుకుని అబినందించారు .



# సింగరేణి గుర్తింపు సంఘం , ఏఐటీయూసీ నాయకులు

మంచిర్యాల ,6,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):



తప్పుడు రిపోర్ట్ ద్వారా ఎస్ఆర్పి–3 ఉద్యోగులపై యాజమాన్యం వేధింపులకు గురి చేస్తోందని సింగరేణి గుర్తింపు సంఘం , ఏఐటీయూసీ నాయకులు ఆరోపించారు . ఆసుపత్రిలో కార్మికుడిని కలిసి గుర్తింపు సంఘం నాయకులు వివరాలు తీసుకున్నారు . డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కె సమ్మయ్య ,కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ , శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా , ,ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, జిఎం కమిటీ చర్చల ప్రతినిధులు సంపత్, బద్రి బుచ్చయ్య, కార్యదర్శి గునిగంటి నర్సింగ్ , ట్రేడ్స్ మెన్ ఇంచార్జ్ సురేష్ , నాయకులు మోహన్ శ్రీనివాస్ యాదగిరి తదితర నాయకులు పాల్గొన్నారు . నాయకులు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసి వివరాలను తెలిపారు . శుక్రవారం ఉదయం షిఫ్ట్లో సుమారు ఉదయం 11:30 గంటలకు ఎస్ఆర్పి–3 గనిలో తీవ్రమైన ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదంలో బదిలీ వర్కర్ కే. రాజేష్ చేయి విరిగిందన్నారు . ఖాళీ టబ్బులను గులాయి నుంచి ఆబేస్ (పైకి) చేసే సమయంలో అండర్ మేనేజర్ స్వయంగా అక్కడ ఉన్న ట్రామర్ కు సహాయం చేయమని ఈ కార్మికుడిని "టబ్బులు పడకుండా పట్టుకో" అని బలవంతం చేశారని, రాజేష్ ఆ సమయానికి వేరే గులాయిలో లైన్ రిపోర్ట్ ఉందని చెప్పినా పట్టించుకోకుండా ఒత్తిడి చేశారన్నారు .తాడు జట్కా రావడంతో కే. రాజేష్ కిందపడిపోయి చేయి విరిగిందని వెంటనే ఆయన చేయి విరిగినట్లు స్పష్టంగా కనిపించినప్పటికీ, అండర్ మేనేజర్ కనీసం సహాయం చేయకుండా, వేరే వ్యక్తిని పిలిపించి పైకి లేపించారని, ప్రమాదంలో ఉన్న కార్మికుడి ప్రాణానికి సహాయం చేయాల్సిన బాధ్యతను నిర్లక్ష్యం చేసి, మొండి వైఖరితో వ్యవహరించారన్నారు .తర్వాత ఈ ఘటనను రక్షణాధికారి, మేనేజర్ కు తెలియజేసినా, నిజాన్ని దాచిపెట్టి "నడుచుకుంటూ వెళ్తూ జారిపడ్డాడు" అనే తప్పుడు రిపోర్టు తయారు చేసి పంపించారని, ఇలాంటి తప్పుడు రిపోర్టుల ద్వారా యాజమాన్యం కార్మికులపై వేధింపులు చేస్తూ, సత్యాన్ని వక్రీకరిస్తూ కార్మికుల ప్రాణాలను హేళన చేస్తున్నారన్నారు .కార్మికుల ప్రాణాల భద్రత కంటే తప్పుడు రిపోర్టులు కప్పిపుచ్చడమే ముఖ్యమని భావిస్తున్న యాజమాన్యం వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు .

## తెలంగాణ రాష్ట్ర ఎన్ని కల సంఘం జిల్లా ఎన్ని కల అధికారి కలెక్టర్ జిల్లా ప్రజా పరిషత్తు సీఈవో ఆదేశాల మేరకుఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు మరియు ఓటర్ల జాబితా మండల పరిష త్ కార్యాలయ నోటీసు బోర్డుపై ప్రచురించడం జరిగింది ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో ఈనెల 8వ తేదీ లోపు సమర్పించాలిసిర్పూర్(టి)ఎంపీడీఓ, పి. సత్యనారాయణ

సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి న్యూస్::



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీడీఓ,పి.సత్యనారా యణ అధ్యక్షతన ఎంపీ టీసీ,జడ్పిటిసి ఎన్నికల డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు మరియు ఓటర్ జాబితా కార్యాలయ నోటీస్ బోర్డుపై ప్రదర్శించడం జరిగిందని అన్నారు.అనంతరం ఎంపీ డీఓ,పి.సత్యనారాయణ మాట్లాడుతూ! తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని 16 గ్రామ పం చాయతీలకు సంబంధం చిన ఎంపీటీసీ,మరియు జడ్పిటిసి ఎన్నికల డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు మరియు ఓటరు జాబితా మండల ప్రజాపరిషత్ కార్యాలయం సిర్పూర్(టి)నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించడం జరిగిందని అన్నారు. ఓటర్ల జాబితా లపై ఏవైనా సూచనలు, అపేక్షలు,అభ్యంతరాలుఉన్నచో లిఖితపూర్వకంగా సంబంధిత గ్రామపంచాయ తీల కార్యాలయం నందు మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు లిఖితపూర్వకంగా సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ ఓ,పి. సత్యనారాయణ సీనియర్ అసిస్టెంట్ సదా శివ్ గ్రామపంచాయతీ సెక్రటరీలు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యువకుడు బలవన్మరణం..

మందమర్రి , సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి):

పట్టణంలోని యాపల్ ఏరియాకు చెందిన గంధం వేణు అనే యువకుడు అనారోగ్య సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాలు మేరకు తీవ్ర అనారోగ్య సమస్యలతో వేణు ఉన్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు మృతి చెందటంతో తన సోదరుడు సోదరి ఇంటి వద్ద ఉంటున్నట్లు తెలిపారు. శు క్రవారం అర్ధరాత్రి కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో వేణు తన గదిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు తెలిపారు. వేణు సోదరుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## జీఎం రాధాకృష్ణ కు స్వాగతం పలికిన అధికారులు యూనియన్ నాయకులు



కాసిపేట సెప్టెంబర్ (ప్రజా జ్యోతి) శుక్రవారం మందమర్రి ఏరియాలోని కాసిపేట–2 వ గనిని జీఎం రాధాకృష్ణ సందర్శించారు. జీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి గనికి వచ్చిన జీఎం కి కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, మేనేజర్ లక్ష్మీనారాయణ ఏఐటియుసి నాయకులు స్వాగతం పలికి పూల మొక్క అందజేసి శాలువా తో సన్మానించారు . ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, మార్కెట్లో పోటీకి అనుగుణంగా ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, ప్రస్తుతం ఉన్న గైర్హాజరు శాతాన్ని తగ్గించడంలో యూనియన్ నాయకులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం గని పని స్థలాలను పరిశీలించి ఉత్పత్తి ఉత్పాదకత పెంచడానికి జీఎం తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఇంజినీర్ రాం ప్రసాద్, గని సేఫ్టీ ఆఫీసర్ రవి శంకర్, వెల్ఫేర్ ఆఫీసర్ భార్గవ్ రాజకొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి):**

భారతదేశ ప్రజలు సుంకం రూపంలో కడుతున్న కష్టాలను చూసి చలించిపోయిన ప్రధాని నరేంద్ర మోడీ జాతీయా జీఎస్టీ శాతాన్ని తగ్గిస్తూ తీసుకున్న చరిత్రత్మక నిర్ణయం హర్షనీయమని బిజెపి పట్టణ అధ్యక్షులు ఠాగూర్ ధన్ సింగ్ అన్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక సూపర్ బజార్ చౌరస్తాలో బిజెపి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఠాగూర్ ధన్ సింగ్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతరామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని, పేదల సంక్షేమం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు.భారతదేశ ప్రజలపై ఉన్న ప్రేమను నరేంద్ర మోడీ పన్ను విషయంలో నిరూపించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆరుముళ్ల పోశం, బంగారి వేణుగోపాల్, వేముల అశోక్, ప్రధాన కార్యదర్శి కళాధర్ రెడ్డి, టౌన్ వైస్ ప్రెసిడెంట్ కూన్సత్ సంతోష్ రామ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ వైద్య శ్రీనివాస్, పాకాల ప్రభాకర్, దేవేందర్, సాయి, పాకాల శ్రీలత, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# డాగ్ స్క్వాడ్ పై అవగాహన సదస్సు

**జైపూర్: సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

అడవి ప్రాంతం లో జరిగే నేరాల నియంత్రణకు డాగ్ స్క్వాడ్ అందుబాటు లోకి తీసుకు రావడం జరిగిందని డాగ్ స్క్వాడ్ నేరాల నియంత్రణలో అటవీ శాఖ సిబ్బందికి అంత గానో సహకరిస్తుందని జైపూర్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి రామకృష్ణ సర్కార్ తెలిపారు. మంచిర్యాల రేంజ్ పరిధిలోని జైపూర్ మండలంలో దుబ్బపల్లి వెంకట్రావుపల్లి గ్రామము లో ప్రజలకు డాగ్ స్క్వాడ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు, అడవిలో ప్రవేశించిన, చెట్లను నరికినా, వూచ్చులు, కరెంట్ తీగలు పెట్టిన, ఆటవి జంతువులను చంపిన, వాటి ఒక మాంసమును కొనుగోలు మరియు విక్రయించిన మరియు ఆటవి భూముల లో పోదు ప్రయత్నం చేషేవంటి నేరాలను గుర్తు చేసినందుకు డాగ్ స్క్వాడ్ ఎంత గానో సహకరిస్తుంది అని రామకృష్ణ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జైపూర్ తెలిపారు,ఈ కార్యక్రమలో పి.దీక్ష ఎఫ్‌బిఓ జైపూర్, పి సతీష్ ఎఫ్‌బిఓ గంగిపల్లి, ఎల్ అనిల్ ఎఫ్‌బి వాచర్స్ పాల్గొన్నారు.



# మంచిర్యాల పట్టణంలో ప్రశాంతంగా, కన్నుల పండుగగా గణేష్ నిమజ్జనం శోభాయాత్ర

## అన్ని ఏర్పాట్లు చసిన హిందూ ఉత్సవ సమితి,మున్సిపల్ అధికారులు

## నిమజ్జనం జరిగే గోదావరి నది వద్ద జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలన

## రామనగర్ ఓవర్ బ్రిడ్జి వద్ద బందోబస్తు పరిశీలించిన ఎసిపి ప్రకాష్ , సిఐ ప్రమోద్ రావు లు

## గోదావరి నది లో నీరు ఇంకి పోయి ఇబ్బందులు



**మంచిర్యాల ,6,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల పట్టణంలో శనివారం గణేష్ నిమజ్జనం శోభాయాత్ర ప్రశాంతంగా, కన్నుల పండుగగా జరిగింది. హిందూ ఉత్సవ సమితి,మున్సిపల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చశారు . నిమజ్జనం జరిగే గోదావరి నది వద్ద జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలన చేశారు .సిబ్బందికి తగు సూచనలు చేశారు . రామనగర్ ఓవర్ బ్రిడ్జి వద్ద ఎసిపి ప్రకాష్ పర్యవేక్షణలో సిఐ ప్రమోద్ రావు



ఆధ్వర్యంలో , ఇతర ఎస్ ఐ ,పోలీసులతో పూర్తీ స్థాయి బందోబస్తును శుక్రవారం రాత్రి పరిశీలించారు .ఎక్కడ ట్రాఫిక్ జం కాకుండా చర్యలు తీసుకున్నారు .మంచిర్యాల పట్టణంలోని రాంనగర్ లో గల వీరాంజనేయ స్వామి ఆలయం, విశ్వనాథ ఆలయం, లక్ష్మీనారాయణ మందిరం లాంటి వాటిలోనే కాకుండా రాంనగర్ హమాలివాడ, పాత మంచిర్యాల, హైటెక్ సిటీ, సూర్య నగర్ తిలక్ నగర్, ఎల్ఐసి కాలనీ, రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో దాదాపు 340 వరకు వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజులపాటు అనగా నవరాత్రుల నవరాత్రులతో పూజలు నైవేద్యాల సమర్పించి గణనాథాన్ని భక్తిశ్రద్ధలతో పూజించారు. శనివారం ఓ బొజ్జ గణపయ్య పోయిరావయ్య మళ్ళీ రావయ్యా అంటూ నిమజ్జన శోభాయాత్రను మంచిర్యాల లోని ముఖ్య పురవీధుల గుండా గణపతికి జేజేలు కొడుతూ నిర్వహించారు. తమ వద్దకు వచ్చే భక్తులకు ప్రజలకు పులిహోర, శనిగలతో కూడిన ప్రసాదాన్ని పంచారు. ఈ సందర్భంగా అన్ని పెద్ద మండపాల వద్ద లడ్డు వేలం పాటలను నిర్వాహించాగ ,చాలామంది భక్తులు ఈ వేలం పాటలో ఉత్సాహకంగా పాల్గొన్నారు .అనంతరం మంచాల గోదావరి నదిలో, గోదావరిఖని గోదావరి నదిలో, ముల్కల ప్రాంతంలో ఉన్న గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. మంచిర్యాల పట్టణంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు గణేశ నిమజ్జన శోభాయాత్రకు అన్ని ఏర్పాట్లు చేశారు. గోదావరి నది వద్ద ప్రత్యేక విద్యుత్ దీపాలన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్ష ,కార్యదర్శులు చుంచు కిరణ్, కే.రవీందర్ ,తుల మదుసూదన్ ,నగర కార్యా వాహక నర్సయ్య ,కాంగ్రెస్ నాయకులూ తుము నరేష్ ,పి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు .

మంచిర్యాల గోదావరిలో వరద ఉధృతి తగ్గిపోయి ఏర్పడిన నీటి కొరత........

ఇదిలా ఉండగా మంచిర్యాల గోదావరిలో వరద ఉధృతి తగ్గిపోయి



నీటి కొరత ఏర్పడింది. ఒడ్డు నుంచి నీటి ప్రవాహం తగ్గిపోయి నది లోపల మూడుపాయలుగా చిలి పాడుతున్నది. దాంతో నిమజ్జనం చేయడానికి వచ్చే ప్రజలు భక్తులు మోకాళ్ళ వరకు మాత్రమే లోతు ఉన్న నీటిలో బొజ్జ గణపయ్యలను నిమజ్జనం చేశారు. ఇళ్లలో, వ్యాపార సముదాయాల్లో ఇతర ప్రాంతాల్లో చిన్న విగ్రహాలు పెట్టి పూజలు చేసిన భక్తులు ఉదయం నుంచి వచ్చి మంచిర్యాల గోదావరి నదిలో నిమజ్జనం చేయడం ప్రారంభించారు. ద్విచక్ర వాహనాల మీద ఆటోలలో తీసుకొని వచ్చి భక్తి పూర్వకంగా మొక్కుకొని నిమజ్జనం చేశారు. గోదావరి నది వద్ద మంచిర్యాల జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నది వద్దకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బందిని, అంబులెన్స్లను, మందులను సిద్ధంగా ఉంచారు. మొత్తానికి మంచిర్యాల మహానగరంలో నవ గణేష నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. దాంతో జిల్లా యంత్రాంగము పోలీస్ యంత్రాంగము, రెవెన్యూ మున్సిపల్ అధికారులు ఊపిరి పీల్చుకుని, సంతోషాన్ని వెలిబుచ్చారు.



# వెళ్ళి రావయ్యా...... బొజ్జగణపయ్య........





**వాంకిడి,సెప్టెంబర్ 06( ప్రజా జ్యోతి )**

వాంకిడి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో శనివారం గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా గ్రామాలలో. గణపతి ప్రత్యేక వాహనాలకు పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి, గణనాథులను భాజ భజంత్రీల మధ్య గ్రామంలోని ప్రధాన వీధుల గుండా, యువకులు, ఏకరూప దుస్తులు ధరించి, గణపతి బప్పా మోరియా, పుడచా వర్షి లోకరియా, అంటూ నినాదాలు ,నృత్యాలు, చేస్తూ ఘనంగా శోభయాత్ర నిర్వహించారు,తధానంతరం స్వామి వారి లడ్డు వేలం పాట నిర్వహించారు, గత తొమ్మిది రోజులపాటు గ్రామాలలో ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథులకు చివరిసారిగా పూజలు నిర్వహించి, గ్రామ పొలిమేరలో నున్న చీక్లి వాగులో నిమజ్జనం చేశారు, చివరిసారిగా గణనాథులకు వీడ్కోలు పలుకుతూ వెళ్లి రావయ్యా... బొజ్జ గణపయ్య అంటూ, ప్రత్యేక పూజలు, నావేద్యం సమర్పించి, హారతులు ఇచ్చి, గణపథు లను నిమర్జనం చేశారు, ఎలాంటి ఆవా%శీ% ఛ నియా సంఘటనలు చోటు చేసుకోకుండా వాంకిడి సీఐ సత్యనారాయణ, ఎస్సై దుర్గం మహేందర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి దె శివకుమార్, ముండే రాజు,ముండే మోహన్, ముండే ప్రహ్లాద్, తాటిపల్లి రవి మల్లు గారి చంద్రశేఖర్, ఎలకతి సుజిత్, రామగిరి కుసుమకర్ రామగిరి గణపతి, అల్లొజ శ్రీనివాస్, బంక చంద్రశేఖర్,,రామగిరి దివాకర్, బొట్ పెల్లి జైరాం,బండే శంకర్, బండే నాందేవ్,, పోర్ల శంకర్, వడ్డేపల్లి సతీష్, లక్ష్మీనారాయణ, రామగిరి శ్రావణ్ కుమార్, రామగిరి విజయ్, పిడుగు రామస్వామి, రామగిరి ప్రకాష్, దీపక్ ముండే,పిడుగు శ్రీనివాస్, ఎంగలీ రాకేష్, రామగిరి శివకుమార్, రామగిరి శ్రావణ్, విభూతి శివశంకర్, రామగిరి గోవర్ధన్,అర్చకులు మనోజ్ దేశ్ పాండే, రాములు, బండు,తిరుపతి, మరియు వివిధ గణేష్ మండపాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ చాహకటి యాదరావు ను సన్మానించిన ఆదివాసి నాయకులు

కాసిపేట సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)

దేవాపూర్ బ్రాంచ్ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ గా ఇటీవల బదిలీపై వచ్చిన చాహకటి యాదరావు ను శనివారం దేవాపూర్ గ్రామ పటేల్ తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రాయి సిడం అచ్చుత్ రావు పటేల్ కే.జనార్ధన్ ఉప సర్మేడి కనక రాజు తుడుం దెబ్బ ప్రధాన కార్యదర్శి సంద్ర భూమన్న తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు ఆడ కృష్ణారావు సిడం రాందాస్ కోడప జైరాం పెంద్రం రాజు మాజీ సర్పంచ్ పాల్గొన్నారు



## రాష్ట్ర ఎన్నికల కమిష నర్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుజిల్లాలోని మండల ప్రజాపరిషత్ కార్యాల యల నోటీసు బోర్డ్ ల పైఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల డ్రాఫ్స్ పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా ప్రదర్శన

### ఈనెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు అభ్యంత రాలు స్వీకరణ

### ఈనెల 9వ తేదీన సవ రించి, 10వ తేదీన తుది జాబితా ప్రదర్శన

**సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ విడు దల చేసిన షెడ్యూల్ మేర కు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్,జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ ఆదేశాల మేరకు జిల్లాలో ఆసిఫాబా ద్,సిర్పూర్(టి) నియోజక వర్గంలోని అన్ని మండల ల ప్రజా పరిషత్ పరిధిలోని గ్రామ పంచాయతీల వారీ గా,ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల డ్రాఫ్ట్, పోలింగ్ కేంద్రాలు మరియు ఓటర్ల జాబితా ప్రదర్శన,అదే విధంగా సిర్పూర్ (టి) బెజ్జూర్, పెంచికల్పేట్ ఎంపీడీఓలు పి.సత్యనా రాయణ,గౌరీ






శంకర్ ల ఆద్వర్యంలో ప్రకటన విడుదల చేస్తూ మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాల వారీగా ముసాయి దా ఫోటో ఓటర్ల జాబితా మరియు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శించడం జరిగిందని అన్నారు.ఓటర్ల జాబితా పరిశీలించుకోవాలని అందులో ఏవైనా పొర పాట్లు ఉంటే అదేవిధంగా గ్రామ పంచాయతీల వార్డు లు తప్పినట్లయితే కార్యా లయల దృష్టికి తీసుకురా వాలని అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 6వ తేదీ నుండి నుండి 8వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఈనెల 8వ తేదీ రోజున రాజకీయ పార్టీ ల ప్రతినిధులతో సమా వేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈనెల 9వ తేదీన సవరించి తుది జాబితా తేది. 10 వ తేదీ రోజున కార్యాలయాల నోటీసు రోజు ప్రదర్శించడం జరిగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయా పాల్గొన్నారు.

## కాసిపేట తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన డీ సునీల్ కుమార్



**కాసిపేట సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

మంచిర్యాల జిల్లా కాసిపేట తహసీల్దార్ గా శనివారం డీ సునీల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూసరింటెండెంట్ గా విధులు నిర్వహించిన సునీల్ కుమార్ ను కాసిపేట తహసీల్దార్ గా బదిలీ చేయడంతో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్ గా విధులు నిర్వహించిన భోజన్న నిర్మల్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు నూతన తహసీల్దార్ ను కార్యాలయ సిబ్బంది, స్థానిక నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అంజయ్య, ఆర్ఐ. కమల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాసిపేట మోడల్ స్కూల్ లో వ్యక్తిత్వం వికాస ప్రేరణా కార్యక్రమం

**కాసిపేట సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

కాసిపేట మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మోటివేషనల్ స్పీకర్ మద్దెవేని అర్జున్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస ప్రేరణా కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులకు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ మద్దెవేని అర్జున్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యక్తిత్వ వికాసం, పరీక్షలకు సన్నద్ధత, జ్ఞాపకశక్తి పెంపొందించే పద్ధతులు, భవిష్యత్తులో విజయం సాధించుటకు సోపానాలు, పరీక్షల ఒత్తిడిని అధిగమించడానికి విద్యార్థులు పాటించాల్సిన పద్ధతులు, భవిష్యత్తు కొరకు గమ్యం నిర్దేశించుకోవడం గురించి వివరించారు. విద్యార్థులు తప్పని సరిగా ఉన్నత లక్ష్యం పెట్టుకోవాలని, అవరోధాలను అధిగమించి విజయం సాధించాలని సూచించారు. విద్యార్థులు పరీక్షల సన్నద్ధత గురించి అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ సందర్భంగా ఆర్మీ లో ఉద్యోగం సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థి లక్కాకుల ఆశిష్ ను శాలువాతో సత్కరించి అభినందించారు.



# లంబాడీ లను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సుప్రీం కోర్టు లో పిటిషన్ వేసిన సోయం, వెంకట్ రావు చిత్ర ప టాలకు పాలాభిషేకం

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 6, (ప్రజా జ్యోతి)**

బోథ్ మండల కేంద్రం లోని కొ మురం భీమ్ విగ్రహం వద్ద కొ మురం భీమ్ సాక్షిగా రాజ్ గోం డ్ సేవా సమితి ఆధ్వర్యంలో సోయం బాపూరావు, తెల్లం వెంకటరావు చిత్ర పటాలకి పా లాభిషేకం చేశారు. సుప్రీంకోర్టు తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్ర భుత్వానికి లంబాడీలు ఎస్టిలు కాదని నివేదిక పంపాలని కోరి న సందర్భంగా వారికి ఈరోజు కొమురం భీమ్ వద్ద రాజ్ గోం డు సేవ సమితి తరపున పా లాభిషేకం చేశారు. అలాగే వలస



లంబాడిలు ఎవరైతే ఉన్నారో వారందరిని ఎస్ టి లు కాదని తొందరగా వెంటనే నివేదిక పంపాలి ఉద్యోగ విద్య వైద్య భూములు అన్ని రంగా లలో వారు అక్రమ ఎస్ టి సర్టి ఫికెట్లు పొంది మా ఉద్యోగాలు అన్ని దోచుకుంటున్నారు మా ఆదివాసీ నాయకులు న్యాయ పరంగా సుప్రీం కోర్ట్ వెళ్తే లంబా డి సోదరులు మా నాయకుల ను బెదురింపు కార్యక్రమాలు మానుకోవాలని ఆదివాసీల త రపున డిమాండ్ చేశారు. వెం టనే వారిని ఎస్ టి జాబితా నుంచి తొలగించాలని సంద ర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాజ్ గోండ్ సే వా సమితి బోథ్ డివిజన్ అ ధ్యక్షులు దుర్వ విశ్వశ్వర్ రా వు, బోథ్ మండల అధ్యక్షులు కనక అమృత్ రావు పట్నాపూ ర్ బాబేర సార్మేడిలు ఆడేం భీం రావ్ మాడవి గంగారాం రాజ్ గోండ్ సేవా సమితి ఉపాధ్యక్షు లు గోడం రమేష్, ప్రధాన కార్య దర్శి తొడసం నిలకాంత్ ప్రచార కార్యదర్శి ఆత్రం దేవరావు ఆ త్రం మోహన్ పంద్రం సోనేరావు నాయకపోడ్ సంఘం బోథ్ మండల అధ్యక్షులు బంక గం గయ్య వివిధ గ్రామాల ఆదివా సీ పటేల్లు ప్రజలు పాల్గొన్నా రు.



# గణేష్ నిమజ్జనోత్సవంలో 2 డిజెలు సీజ్

రూరల్ సిఐ కె ఫణిదర్

నిబంధనలకు విరుద్ధంగా అధి క శబ్దం వచ్చేలా డీజేల ఏర్పా టు

తలమడుగు మండలం, కోడద్ గ్రామంలో ఒకటి, సుంకుడి గ్రా మంలో ఒక ఘటన

కోడద్ గ్రామంలో మహారాష్ట్ర నుండి డీజే, నిబంధనలకు వి రుద్ధంగా లేజర్ లైట్లు ఏర్పాటు, కేసు నమోదు

సుప్రీంకోర్టు నిబంధనల ప్రకార మే సౌండ్ సిస్టం ఏర్పాటు చే యాలి డీజే యజమానులు, ఆపరేట ర్లపై 2 కేసులు నమోదు




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 6, (ప్రజా జ్యోతి)**

సుప్రీంకోర్టు నియమ నిబంధన లకు లోబడి సౌండ్ బాక్స్ లను ఏర్పాటు చేయాలని, అతిక్ర మించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని రూరల్ సీఐ కె ఫణిదర్ తెలిపారు. శుక్రవా రం తలమడుగు మండలం సుంకిడి గ్రామం లో మహారాష్ట్ర నుండి నిబంధనలకు విరుద్ధం గా అధిక శబ్దం వచ్చేలా డీజే తీసుకువచ్చి అదేవిధంగా లేజ ర్ లైట్లను ఏర్పాటు చేసినందు కుగాను డీజే ను, వాహనాన్ని సీజ్ చేసి తలమడుగు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయ డం జరిగిందని, అదేవిధంగా కోడద్ గ్రామం లో నిబంధనల కు విరుద్ధంగా ఎక్కువ శబ్దం వచ్చేలా ఎక్కువ బాక్సులను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బం దులు కలిగినందుకుగాను డీజే యజమానులు ఆపరేటర్ల పై రెండు



గ్రామాలలో రెండు కేసు లు నమోదు చేసినట్టు తెలిపా రు. వీరిద్దరూ సుప్రీంకోర్టు నిబం ధనలకు విరుద్ధంగా ప్రజలకు ఇబ్బందులు కలిగేలా అధిక శబ్దం వచ్చే విధంగా డీజే లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గణపతి మండపా ల వద్ద ఎలాంటి డీజేలకు అను మతి లేదని అతిక్రమించిన వా రి పై చట్టప్రకారం చర్యలు త ప్పవని హెచ్చరించారు. ఈ కా ర్యక్రమంలో తలమడుగు ఎస్ ఐ డి రాధిక సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 6, (ప్రజా జ్యోతి)**

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గు ప్తా అన్నారు. శనివారం కొము రం భీం కాంప్లెక్స్ లోని పి ఎం ఆర్ సి హాల్ లో ఏర్పాటు చేసి న గురుపూజోత్సవం కార్యక్ర మానికి ఖానాపూర్ నియోజక వర్గ శాసనసభ్యులు వెడ్మ బొ జ్జు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికా రి మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత ల క్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడంలో ఉపాధ్యాయు ల సహకారం ఎంతో కీలకమైన దని అన్నారు. ఏ రంగంలో నై నా రాణించడానికి గురువు అ వసరమని తెలిపారు. సమా జంలో ఉపాధ్యాయులకు స ముచిత స్థానం కల్పిస్తూ ప్రభు త్వం చర్యలు తీసుకుంటుంద ని, బదిలీలు, పదోన్నతులు, కౌ న్సిలింగ్ ప్రక్రియను చేపట్టింద ని తెలిపారు. విద్యార్థుల జీవి తానికి దృఢమైన పునాది వేసి భవిష్యత్తులో సమాజం గౌర వించే స్థాయికి చేరుకోవడంలో ఉపాధ్యాయుల కృషి అనిర్వచ నీయమైనదని





అన్నారు. ఉపా ధ్యాయులు వారి గురుతర బా ధ్యతను నిర్వర్తించి దేశానికి మంచి పౌరులను అందించాల ని అన్నారు. ఖానాపూర్ శాసన సభ్యులు మాట్లాడుతూ తరగ తి గది దేశ భవిష్యత్తు నిర్మా ణంలో ప్రాముఖ్యత కలిగి ఉం టుందని, తరగతి గది జ్ఞానాన్ని అందించే కర్మాగారం అని అ న్నారు. ప్రభుత్వం అన్ని ప్రభు త్వ పాఠశాలలు, సంక్షేమ వస తి గృహాలలో విద్యార్థులకు స కల సౌకర్యాలు కల్పిస్తూ నా ణ్యమైన విద్యను అందిస్తుంద ని తెలిపారు. అనంతరం చి న్నారులు ప్రదర్శించిన సాం స్కృతిక నృత్యాలు అందరిని అలరించాయి. ఉమ్మడి జిల్లాల ఆశ్రమ పాఠశాలలలో ఉత్తమ సేవలు అందించిన 64 మంది ఉపాధ్యాయులకు ప్రశంసా ప త్రాలతో పాటు జ్ఞాపికలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఉ మ్మడి జిల్లా గిరిజన సంక్షేమ శా ఖల ఉపసంచాలకులు అంబా జీ, రమాదేవి, జనార్ధన్, ఆర్. సి. ఓ. అగస్టీన్, పి వి టి జి ఎ. పి. ఓ. మెస్రం మనోహర్, ఉ మ్మడి జిల్లాల సంక్షేమ శాఖల అధికారులు, క్రీడా అధికారు లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# తన గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై మోదీ స్పందన

## మోదీ గొప్ప ప్రధాని అంటూనే, ఆయన చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రంప్

## మోదీతో స్నేహం ఎప్పటికీ కొనసాగుతుందని వ్యాఖ్య

## ట్రంప్ సానుకూల దృక్పథాన్ని అభినందించిన మోదీ

**హైదరాబాద్,**

భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవైపు మోదీని గొప్ప ప్రధానమంత్రి అంటూ ప్రశంసించిన ఆయన, అదే సమయంలో ఆయన తీసుకుంటున్న కొన్ని చర్యల పట్ల తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హుందాగా స్పం దించారు. వివరాల్లోకి వెళితే, భారత్-అమెరికా సంబంధాలపై ట్రంప్ మాట్లాడుతూ, “ఇరు దేశాల మధ్య ఒక ప్రత్యేకమైన బంధం ఉంది. దీనిపై ఎటువంటి ఆందోళన అవసరం లేదు. కొన్ని కొన్ని సందర్భాల్లో మాత్రమే మా మధ్య భేదాభిప్రాయాలు వస్తాయి. ప్రధాని మోదీతో నా స్నేహం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుంది” అని స్పష్టం చేశారు. అయితే, “మోదీ గొప్ప ప్రధానమంత్రి. కానీ ఈ సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు” అని పేర్కొనడం ప్రాధాన్యత సంతరి ంచుకుంది. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించారు. ట్రంప్ అభిప్రాయాలను, రెండు దేశాల మధ్య సంబంధాల పట్ల ఆయనకున్న సానుకూల దృక్పథాన్ని తాను అభినందిస్తున్నట్లు తెలిపారు. భారత్, అమెరికా దేశాలు ఉజ్వల భవిష్యత్తు దిశగా పయనిస్తున్నాయని, వ్యూహాత్మక భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నాయని మోదీ పేర్కొన్నారు. ఇరు దేశాల నేతల మధ్య జరిగిన ఈ సంభాషణ, అంతర్జాతీయ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది.

# మరోసారి రికార్డులు బద్దలుకొట్టిన బాలాపూర్ లడ్డూ

**హైదరాబాద్,**

ప్రతి ఏటా ఎంతో ఆసక్తి రేకెత్తించే బాలాపూర్ గణపతి లడ్డూ వేలం ఈసారి కూడా కొత్త రికార్డు నెలకొల్పింది. తన పాత రికార్డును తానే బద్దలు కొడుతూ ఈ ఏడాది ఏకంగా రూ. 35 లక్షల భారీ ధర పలి కింది. వినాయక చవితి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ఈ లడ్డూ వేలం పాట ఉత్కంఠభరితంగా సాగింది. హైదరాబాద్‌లోని కర్మన్‌ఘా ట్‌కు చెందిన లింగాల దశరథ్ గౌడ్ ఈ ప్రతిష్ఠాత్మకమైన లడ్డూను దక్కించుకున్నారు. ఈ ఏడాది జరిగిన వేలం పాటలో మొత్తం 38 మంది పోటీ పడ్డారు. హోరాహోరీగా సాగిన ఈ వేలంలో చివరికి దీనిని దశరథ్ గౌడ్ దక్కించుకున్నారు. గతేడాది ఈ లడ్డూ రూ. 30.01 లక్షలకు అమ్ముడుపోగా, ఆ రికార్డును ఈ సంవత్సరం సునాయాసంగా అధిగమించింది. గతేడాది కొలను శంకర్ రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కాగా, బాలాపూర్ లడ్డూ వేలం సంప్ర దాయం 1994లో ప్రారంభమైంది. అప్పట్లో కేవలం రూ. 450తో మొదలైన ఈ వేలం ప్రస్థానం, దశాబ్దాలు గడిచేసరికి లక్షల్లోకి చేరి ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

# క్యాంపు కార్యాలయంలో కాసుల పంపిణీ..?


## - సామజిక మాద్యమం ద్వారా ఓ కాంగ్రెస్ నేత అసహనం

## - ఒక్కో నేతకు మంత్రి 20వేల చొప్పున పంపిణీ చేసినట్లు ఆరోపణ

## - కార్యకర్తలందరినీ సమానంగా చూడాలని వేడుకోలు

**చెన్నూరు సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి)**

కార్యకర్తల మన్ననల మంత్రి దసరా కానుకల వ్యవహారం సామజిక మాద్యమంలో చక్కర్లు కొట్టగా స్థానికంగా చర్చనీయాంశం అయింది. పట్టణానికి చెందిన దాదాపు 46మంది కాంగ్రెస్ నేతలకు ఏకంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 20వేల చొప్పున దసరా కానుకగా మంత్రి ఇచ్చారని, మంత్రి గెలుపుకై కృషిచేసిన తమలాంటి కార్యకర్తలను వదిలి కేవలం 46మందిని మాత్రమే నిజమైన కార్యకర్తలుగా దసరా కానుక రూపంలో పంపిణీ చేయడం సబబు కాదని, తమతో పాటు పల్లె ప్రాంతాల్లోనూ, పక్క మండలాల కార్యకర్తలు సైతం మీ గెలుపుకై కృషి చేసిన వారిగా గుర్తించి మంత్రివర్యులు అందరినీ సమానంగా చూడాలని పట్టణానికి చెందిన ముత్యాల రవికుమార్ గౌడ్ అనే ఓ కాంగ్రెస్ కార్యకర్త సామాజిక మాధ్యమంలో ఆవేదన వ్యక్తం చేయగా, స్థానికులు మంత్రి తీరుపై విమర్శలు గుప్పించారు. గత కొద్ది రోజులుగా కార్యకర్తలను పట్టించుకోని మంత్రి కొద్ది రోజుల్లో స్థానిక ఎన్నికలు సమీపిస్తున్నాయని కారణంగా కార్యకర్తలను ప్రసన్నం చేసుకునేందుకే కానుకల రూపంలో కార్యకర్తలపై కాసుల




వర్షం కురిపిస్తున్నారని, ఓ పక్క మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు మంత్రి తీరుపై పెదవి విరుస్తుండడంతో పాటు చాలాకాలం తర్వాత చెన్నూరులో పర్యటించిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై ప్రజలు చూపించిన ఆదరణకు మంత్రిలో ఆందోళన మొదలై, స్థానిక ఎన్నికల్లో తన సత్తా చాటాలనే లక్ష్యంగా చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయలు కానుకలుగా ఇస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# ట్రంప్‌కు మోడీ మరో షాక్?

## ఐక్యరాజ్యసమితి సమావేశాలకు దూరం

**న్యూఢిల్లీ**

అమెరికా అధిక టారిఫ్‌ల వేళ భారత్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరులో అమెరికాలో జరగనున్న ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కావాల్సి ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సమావేశాలకు మోదీ హాజరు కావడం లేదని తెలిసింది. ఆయనకు బదులు విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఈ సమావేశాల్లో ప్రసంగించనున్నట్లు తాజా సమాచారం. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా యూఎన్ గత నెల రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటు-ందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు. ఈ సమావేశాలకు ప్రధాని యూఎస్ వెళ్తారని అంతా భావించారు. ఈ పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అయితే, అనూహ్యంగా ఈ సమావేశాలకు మోదీ దూరంగా ఉన్నట్లు- తెలిసింది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# పాక్‌లో అట్టహాసంగా వినాయక నిమజ్జనాలు

**కరాచీ,**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా గణపతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఎవరి శక్తి కొలదీ వారు వినాయక మండపాలను ఏర్పాటు- చేసుకుని పూజించారు. అనంతరం వినాయక నిమజ్జనా లను కూడా ఘనంగా నిర్వహిస్తున్నారు. మన దేశంలోనే కాదు.. పాకిస్థాన్ లో కూడా కొందరు హిందువులు వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. అంతేకాదు.. వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని కూడా పూర్తి చేశారు. పాకిస్థాన్‌లోని కరాచీలో గణపతి నవరాత్రి ఉత్సవాలను అక్కడి హిందువులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భారీ వినాయక విగ్ర హాన్ని ఓ ఆటోలో పెట్టి నిమజ్జనానికి తీసుకెళ్తున్నారు ఆ సమయంలో గణపతి బొప్పా మోరి యా అంటూ సాంప్రదాయ ధోల్ సంగీతానికి నాట్యం చేశారు. వారిని చూసి రోడ్డు మీద ఉన్న చాలా మంది ముస్లింలు ఆశ్చర్యపోయారు. ఆ ఘటనకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. ఈ వైరల్ వీడియోను కేవలం మూడు రోజుల్లోనే కోట్ల మంది వీక్షించారు. 14 లక్షల మందికి పైగా ఈ వీడియోను లైక్ చేసి తమ స్పందనలను తెలియజేశారు. అన్ని ధర్మాలకు చోటివ్వడం మానవ ధర్మం అని ఒకరు కామెంట్ చేశారు. పాకిస్థాన్‌లోని వినాయకుడి విగ్రహం ఎలా దొరికింది అంటూ ఒకరు ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో ఇలా చేయాలంటే చాలా ధైర్యం కావాలని మరొకరు కామెంట్ చేశారు.